కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

రంగారెడ్డినగర్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పత్తి రఘుపతి డిమాండ్ చేశారు. సోమవారం షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్‌లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ శ్రీధర్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సంగీత పాత్ర, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగా శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపతి భానుచందర్‌వర్మ, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ కోడి ఆదిత్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత


సర్వే నంబర్ 342లో నిర్మాణాన్ని కూల్చివేస్తున్న అధికారులు

సుభాష్‌నగర్: ఆదివారం సెలవు దినం కావడంతో కబ్జారాయులు రెచ్చిపోయారు. గాజులరామారం డివిజన్, మిథిలా నగర్, కట్ట మైసమ్మ బస్తీలోని సర్వే నంబర్ 342, 307 ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ రెహమాన్‌ఖాన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గులాం కలీం సోమవారం తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని సర్వే నంబర్ 342లో 4 గదులను, మిథిలానగర్ సర్వే నెంబర్ 307లో రెండు గదులను నేలమట్టం చేశారు. ఈ గదుల నిర్మాణం వెనకాల ఎవరి హస్తం ఉందో విచారణ చేపట్టి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.


పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వీరేందర్‌రెడ్డి

కాలనీ అభివృద్ధికి తోడ్పాటు

నిజాంపేట్ : కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు నందిస్తానని కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి అన్నారు. సాయి అనురాగ్ కాలనీ, రోడ్డు నంబర్ 4లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో రాజేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్రీడలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కూన శ్రీశైలంగౌడ్

చింతల్: హెచ్‌ఎంటీ కాలనీలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మెమోరియల్ మండల స్థాయి అండర్ 17, అండర్ 14 ఖోఖో, కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.

సహకార బ్యాంక్ కేలండర్ ఆవిష్కరణ



సుభాష్‌నగర్: దూలపల్లి సహకార బ్యాంక్‌ను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపే దిశగా పాలకమండలితో పని చేస్తున్నామని బ్యాంక్ చైర్మన్ గరిసె నరేందర్ రాజు అన్నారు. దూలపల్లి బ్యాంకు 2025వ సంవత్సర కేలండర్‌ను బ్యాంక్ సీఈవో తీగల కృష్ణ, పాలకమండలి సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు చింతల మధుసూదన్, పెద్దనోళ్ల మల్లేశం, గుర్రాల కృష్ణ, డప్పు నరేంద్ర, చింతల శ్రీనివాస్, నగ్గిడి సావిత్రి, మదన్‌రావు, సత్యనారాయణ, మధుసూదన్, నాగమణి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాపిటల్ కళాశాల అధ్యాపకుడు క్రాంతికుమార్‌కు డాక్టరేట్


ప్రొఫెసర్లతో కాంత్రికుమార్

రంగారెడ్డినగర్: షాపూర్‌నగర్‌కు చెందిన క్యాపిటల్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు క్రాంతికుమార్ సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య, వ్యాపార నిర్వహణ విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. కాకతీయ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల మార్గదర్శకంలో ఆయన 'భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ' అనే అంశంపై తెలంగాణ రాష్ట్రంలోని పలు నగరాల్లో నిర్వహించిన పరిశోధనలపై డాక్టరేట్ పట్టాను పొందారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేందర్, వ్యాపార నిర్వహణ విభాగం హెడ్, ప్రిన్సిపాల్ అమరవేణి, ప్రొఫెసర్ నరసింహచారి, డాక్టర్ ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



జగద్గిరిగుట్ట: మగ్దూమ్ నగర్ భగత్‌సింగ్ మార్గ్ పక్కన గల శ్రీసాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బిర్రు ఆంజనేయులతో కలిసి ట్రస్మా జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండే ప్రతి అంశం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బిర్రు శోభారాణి, ట్రస్మా మండల అధ్యక్షులు డాక్టర్ వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, సలహాదారులు నరసింహులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకోరల్లో హెచ్‌ఎండీఏ మేడిపల్లి లేఅవుట్ !

సాక్షి,సిటీబ్యూరో: దాదాపు రూ.45 కోట్ల విలువ చేసే అత్యంత ఖరీదైన హెచ్‌ఎండీఏ మేడిపల్లి లే–ఔట్‌లోని 3 ఎకరాల స్థలంలో 20 రోజుల కిందట రాత్రికి రాత్రి నాటకియ పక్కిలో వెలిసిన చిన్నపాటి జామ తోటను తొలగించి, కబ్జాదారుల నుంచి కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి హెచ్‌ఎండీఏ మేడిపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మారెడ్డి, కార్యదర్శి హేమంత్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద హెచ్‌ఎండీఏ మేడిపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదంతా జరుగుతున్నా.. హెచ్‌ఎండీఏ ఎస్టేట్ అధికారులు, మేడిపల్లి తహసీల్దార్ తమకేమీ తెలియదనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు ఆరోపించారు. అలాగే పర్వాతాపూర్‌కు వెళ్లే దారి నుంచి మేడిపల్లి లేఔట్ లోనికి వెళ్లే 60 ఫీట్ల ప్రధాన రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. మేడిపల్లి లేఅవుట్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఏడాదిలో పెరిగిన ఓటర్లు 7.23 లక్షలు

- జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 29.48 లక్షలు
- అత్యధికంగా కుత్బుల్లాపూర్‌లో 7.34 లక్షల మంది ఓటర్లు
- అత్యల్పంగా కూకట్‌పల్లిలో 4.86 లక్షలు



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో గత అసెంబ్లీ నుంచి ఇప్పటి వరకు ఏడాది వ్యవధిలో గణనీయంగా 7,23,063 మంది ఓటర్లు పెరిగారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎన్నికల యంత్రాంగం ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. జిల్లాలోని మేడ్చల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2023 డిసెంబర్ (అసెంబ్లీ ఎన్నికల నాటికి)లో జిల్లా ఎన్నికల సంఘం ముద్రించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 22,25,474 మంది ఉండగా, తాజాగా జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రకటించిన ముసాయిదా జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 29,48,537 మంది ఉన్నట్లు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 15,17,375 మంది కాగా, మహిళా ఓటర్లు 14,30,746 ఉన్నారు. అలాగే ఇతరులు 416 మంది ఉండగా, ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 729 మంది కాగా, సర్వీస్ ఓటర్లు 714 మంది ఉన్నారు. మేడ్చల్ జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 86,629 మంది తక్కువగా ఉన్నారు.

- గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో అత్యధికంగా పెరిగిన ఓటర్ల సంఖ్య 7,23,063 మంది ఉన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,17,799 మంది ఓటర్లు పెరగగా, మేడ్చల్‌లో 1,71,095 మంది ఓటర్లు, మల్కాజిగిరిలో 1,19,246 మంది ఓటర్లు, కూకట్‌పల్లిలో 1,13,197 మంది ఓటర్లు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 1,01,892 మంది ఓటర్లు పెరిగారు.
- జిల్లాలో అత్యధికంగా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 7,34,051 మంది ఉండగా, అత్యల్పంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో 4,86,049 మంది ఓటర్లు ఉన్నారు.

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు (డిసెంబర్ 2023)

నియోజకవర్గం	ఓటర్లు	పోలింగ్ కేంద్రాలు
మేడ్చల్	5,01,281	571
మల్కాజిగిరి	3,93,868	385
కుత్బుల్లాపూర్	5,16,252	457
కూకట్‌పల్లి	3,72,852	383
ఉప్పల్	4,41,145	386
మొత్తం	22,25,474	2,182

ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు (జనవరి 2025)

నియోజకవర్గం	ఓటర్లు	పోలింగ్ కేంద్రాలు
మేడ్చల్	6,72,376	601
మల్కాజిగిరి	5,13,114	418
కుత్బుల్లాపూర్	7.34.051	592
కూకట్‌పల్లి	4,86,049	417
ఉప్పల్	5,42,947	407
మొత్తం	29,48,537	2,435

నియోజకవర్గాల వారీగా పురుష, మహిళా, ఎన్‌ఆర్‌ఐ, సర్వీస్, ఇతరుల ఓటర్ల వివరాలు (జనవరి2025)

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	ఎన్‌ఆర్‌ఐలు	సర్వీస్‌ఓటర్లు
మేడ్చల్	3,43,299	3,29,017	60	40	158
మల్కాజిగిరి	2,57,578	2,55,522	14	261	242
కుత్బుల్లాపూర్	3,82,611	3,51,274	166	112	104
కూకట్‌పల్లి	2,53,218	2,32,703	128	136	45
ఉప్పల్	2,80,669	2,62,230	48	180	165
మొత్తం	15,17,375	14,30,746	416	729	714

ఓటరు జాబితా విడుదల



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న మొత్తం ఓటర్ల ఫైనల్ జాబితాను ఎన్నికల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ వి.నర్సింహ ప్రకటించారు. నియోజకవర్గంలో మొత్తం 7, 34, 051 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 3,82,611, మహిళా ఓటర్లు 3, 51, 274, ఇతరులు 166, సర్వీస్ ఓటర్లు 104 మంది ఉన్నారని ఆయన తెలిపారు.

శ్రీసాయి కాలనీ ఫౌండర్ పండరి మృతి


పండరి(ఫైల్)

చింతల్: చింతల్ డివిజన్ శ్రీసాయినగర్ కాలనీ ఫౌండర్ కన్నెకంటి పండరి(85) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. కాలనీ ఏర్పడి 20 ఏళ్లు దాటినా ఆయనకే కాలనీ వాసులు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్‌శేఖర్‌గౌడ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, కుత్బుల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనాలు, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు వెంటనే ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఉన్నీకృష్ణన్ డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి, వంట చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, ఉన్నీకృష్ణన్ మాట్లాడుతూ.. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భాగ్య, విజయలక్ష్మి, మంజుల, వసంత మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 114 ఫిర్యాదులు



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలపై కలెక్టరేట్ ప్రజావాణిలో 114 ఫిర్యాదులను రాత పూర్వకంగా అందజేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ప్రజలను ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజల దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారుల తీరు మార్చుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్
- ప్రజావాణిలో అధికారులపై ఆగ్రహం


జీఎం అశోక్‌తో నీటిసరఫరా గురించి మాట్లాడుతున్న కూన శ్రీశైలం గౌడ్

చింతల్: బీఆర్‌ఎస్ పాలనలో సరిపోయిన నీళ్లు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తాగునీటి సమస్యలు ఎలా వస్తాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆయా సంక్షేమ సంఘాల నేతలతో కలిసి నీటి కటకటపై అధికారుల తీరును ఎండగట్టారు. గత బీఆర్‌ఎస్ పాలనలో నీటి సరఫరాలో ఎటువంటి అవాంతరాలు రాకుండా అధికారులు నీటి సరఫరా చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నీటి సరఫరాను గాలికి వదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండి స్పెషల్ బడ్జెట్ ద్వారా కుత్బుల్లాపూర్‌లో నీటి సమస్య, భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించానన్నారు. ప్రస్తుతం అధికారుల తీరుతో కుత్బుల్లాపూర్‌లోని అనేక బస్తీలు, కాలనీలలో నీటి కటకట ఏర్పడిందన్నారు. కొంతమంది బడా నాయకుల పేర్లు చెప్పి జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్పలో ప్రతి బ్లాకుకు నీటి సరఫరా కోసం డబ్బులు వసూలు చేశారని, జలమండలికి చెల్లించకుండా సొంతానికి వాడుకుంటున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. నేడు కొంతమంది అక్రమార్కులు వివిధ రాజకీయ నాయకుల పేర్లు చెప్పి గృహకల్పలో నివసించే వారి నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. వారి జేబులు నింపుకోవడంతో జలమండలికి రాజీవ్ గృహకల్ప కోట్ల రూపాయల మేర బకాయి పడిందన్న సంగతి అధికారులు మర్చిపోవద్దన్నారు. నీటి బిల్లులు వసూలు చేసి బిల్లులు కట్టకుండా తిరుగుతున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆయా సెక్షన్ మేనేజర్లపై ఆగ్రహం

కుత్బుల్లాపూర్ లో పనిచేస్తున్న పలు సెక్షన్ మేనేజర్లు అసలు ఫీల్డ్ మీదకు రావడం లేదని ఆయన ఆరోపించారు. కాలనీల సంక్షేమ సంఘాల నేతలు తమ సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఒక్కో సెక్షన్ మేనేజర్ ఉదయం ఫీల్డ్ మీదకు వెళ్లాల్సి ఉన్నా.. కేవలం వాట్సాప్ మెసేజ్‌లకి పరిమితమయ్యారని, వారి తీరు మార్చుకోవాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ అశోక్, డీజీఎంలు, సెక్షన్ మేనేజర్లు, ఎలక్ట్రికల్ మేనేజర్, ఆదర్శనగర్, దేవ భూమి నగర్, మెట్కానిగూడా, శారదా కాలనీ, కేకేఎం నగర్, రాజీవ్ గాంధీ నగర్, కళావతి నగర్, శ్రీవేన్ ఎన్‌క్లేవ్ తదితర కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

- గాజులరామారం సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు చేశారు. ఉప కమిషనర్ మల్లారెడ్డి వాటిని స్వీకరించి సంబంధిత విభాగాలకు పంపించారు. టౌన్ ప్లానింగ్ మూడు, ఇంజనీరింగ్ 2, ఎలక్ట్రికల్ ఒకటి ఫిర్యాదులు వచ్చాయి.
- కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో మొత్తం 11 ఫిర్యాదులు వచ్చాయి. ఇంజనీరింగ్ 3, శానిటేషన్ రెండు, టౌన్ ప్లానింగ్ ఐదు, మరో విభాగంపై ఒకటి ఇలా వచ్చిన ఫిర్యాదులను ఉప కమిషనర్ నరసింహ స్వీకరించి సంబంధిత అధికారులకు పంపారు. గతంలో ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు పరిష్కారం కావడం లేదని పలువురు ఉప కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



కుత్బుల్లాపూర్: విద్యుత్ సబ్‌స్టేషన్ల వార్షిక నిర్వహణ నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మేడ్చల్ ఏడీఈ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుభాష్ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 11కేవీ ప్రాగా టూల్స్, బ్యాంక్ కాలనీ, దుర్గా ఎస్టేట్స్, రామరాజునగర్, జీడిమెట్ల గ్రామం, జయరామ్ నగర్, సుచిత్ర, పైపులైన్ రోడ్డు, గాయత్రీనగర్, మీనాక్షి, సాయిబాబానగర్, పద్మానగర్ ఫీడర్ల ప్రాంతాల్లో, అదే విధంగా పేట్‌బషీరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ వైష్ణవి ఎన్‌క్లేవ్, సన్మాన్ బెల్మోర్, సెయింట్ ఆన్స్, జీబీఆర్ క్లబ్, సత్యం ఎన్‌క్లేవ్, బాలాజీ ఆసుపత్రి ఫీడర్ల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

నిజాంపేట్ : 33/11కేవీ మయూరి నగర్ సబ్‌స్టేషన్ మయూరి నగర్ ఫీడర్‌లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని హైదర్‌నగర్ ఏఈ సోమవారం తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మయూరి నగర్, ఎస్‌బీఐ బ్యాంక్ రోడ్డు, మయూరి నగర్ పార్క్, ఆర్క్‌టవర్స్, కోకోనట్ ట్రీ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

చింతల్: విద్యుత్ వైర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బోయిన్‌పల్లి ఏడీఈ భిక్షపతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ న్యూ బోయిన్‌పల్లి సబ్ స్టేషన్ రిలయన్స్ విల్లా ఫీడర్ పరిధిలో మలానీ కాలనీ, రిలయన్స్ విల్లా, తాడ్‌బంద్, స్వీట్ హార్ట్ హోటల్ లైన్, శ్రీ చైతన్య స్కూల్ లైన్, బ్రిలియంట్ స్కూల్, రాఘవేంద్ర హాస్పిటల్ బ్యాక్ సైడ్, సత్య టవర్స్, బోయిన్పల్లి సబ్ స్టేషన్ జయనగర్ ఫీడర్ పరిధిలో జయనగర్, గల్ఫ్ బేకరీ, కడక్‌పుర, కేఆర్ నగర్, నేతాజీ నగర్, మూవ్ స్పోర్ట్స్, విఠల్ నగర్, జానకీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

నేడు బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ అండ్ అవేర్‌నెస్

దుండిగల్: గ్రాన్యూయల్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ అండ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమ చిగురుపాటి, యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అంకాలజిస్ట్ డాక్టర్ ప్రజ్ఞా చిగురుపాటి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

వైకుంఠధామానికి స్థలం కేటాయించాలి

దుండిగల్: దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో వైకుంఠధామానికి స్థలం కేటాయించాలని బీజేపీ నాయకుడు ఎంబరి ఆంజనేయులు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సుమారు రెండు లక్షల జనాభా ఉన్నా శ్మశాన వాటిక లేకపోవడం బాధాకరమన్నారు. సర్వే నంబరు 170తో పాటు ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా తక్షణమే అక్కడ రెండు ఎకరాలను కేటాయించే విధంగా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని కోరారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి


హౌసింగ్ బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్

నిజాంపేట్ : భౌరంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్‌లలో డబుల్ బెడ్ రూమ్‌లను పూర్తి చేసి అర్హులకు అందజేయాలని బీజేపీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం హౌసింగ్‌బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణానికి నిధులు కేటాయించి వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్‌రావు, ఆంజనేయులు, జయశంకర్, చందు, కుమార్‌గౌడ్, పాండు పాల్గొన్నారు.